PlanetRead

Literacy for a Billion

Movie: Chelikadu
Year: 1997

Song: Ninnamonna Mathopate
Lyricist: Veturi Sundararama Murthy

నిన్నమొన్న మాతో పాటే
ఆడిన అల్లరిపిల్లకి
వేరే చోటికి వెళ్ళాలంటూ
వచ్చేసింది పల్లకి

కొత్త పెళ్ళికూతురా
ఎందుకంత తొందరా

దారిచూపగ చేరాడు
నువ్వు కోరుకున్న చెలికాడు

నిన్నమొన్న మాతో పాటే
ఆడిన అల్లరిపిల్లకి
వేరే చోటికి వెళ్ళాలంటూ
వచ్చేసింది పల్లకి

రంగుల కలలకు
మంగళస్నానం
చేసిన సొగసుల కలలుగనీ

ముంగిట నిలచిన
మంచిముహూర్థం
రాసిన లేఖలు చదువుకొనీ

ఎటో ఉన్న స్వర్గాలన్ని
దిగొచ్చాయి నీకోసం
సఖీ నీకు స్వాగతమంటూ
అందించాయి ఆహ్వానం
పువ్వుల మేనాలో
మబ్బుల ఁ ధుల్లో
దారిచూపగ చేరాడు
నువ్వు కోరుకున్న చెలికాడు

నిన్నమొన్న మాతో పాటే
ఆడిన అల్లరిపిల్లకి
వేరే చోటికి వెళ్ళాలంటూ
వచ్చేసింది పల్లకి

రేపటినుంచి ఊసులు ఏ
మా చె లో నువు చెప్పవని

కోపంగానే వున్నాగాని
నవ్వుతు ఉందాం తప్పదనీ

వరాలన్ని నిన్నే వలచి
వరించాయి చిలకమ్మా

తథాస్తంటు దేవతలొచ్చి
దీ స్తారు లేవమ్మా

నిత్యసుమంగళిగా
నిను నడిపించంగా

దారిచూపగ చేరాడు
నువ్వు కోరుకున్న చెలికాడు

నిన్నమొన్న మాతో పాటే
ఆడిన అల్లరిపిల్లకి
వేరే చోటికి వెళ్ళాలంటూ
వచ్చేసింది పల్లకి

కొత్త పెళ్ళికూతురా

ఎందుకంత తొందరా
దారిచూపగ చేరాడు

నువ్వు కోరుకున్న చెలికాడు

*Disclaimer: PlanetRead does not own these lyrics and is not using them for any commercial purpose. For over 20 years, PlanetRead has been subtitling Bollywood songs for mass literacy. These lyrics are being offered as part of PlanetRead's literacy development initiative.*

*PlanetRead is a tax-exempt, not-for-profit: 501(c) (3) in the United States and 80(G) in India.*